# పోలీస్‌స్టేషన్‌లో ఆరోగ్యశిబిరం

29-04-2013



మాట్లాడుతున్న డాక్టర్ ప్రభాకరరావు

రేపల్లె, న్యూస్‌లైన్: సమయంతో పనిలేకుండా విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ ప్రభాకరరావు చెప్పారు. మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోడే వెంకట్రాద్రి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం పోలీస్‌సిబ్బందికి ఆరోగ్యపరీక్షా శిబిరం నిర్వహించారు. శిబిరానికి ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ళ ప్రకాశరావు అధ్యక్షత వహించారు. సభలో పాల్గొన్న ప్రభాకరరావు మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యసూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సమాజంలో వ్యాపిస్తున్న అంటువ్యాధులు, సుఖరోగాలపై అవగాహనతో ఉండాలని చెప్పారు. వైద్యుల సలహాల మేరకు పౌష్టికాహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం శిబిరంలో డాక్టర్లు ప్రకాశరావు, ప్రభాకరరావు, రాధాకృష్ణమూర్తిలు పోలీస్ సిబ్బందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వైద్యపరీక్షలు చేశారు. కపల్లె రార్యక్రమంలో రూరల్ సీఐ ఎం.సూర్యనారాయణరెడ్డి, టౌన్ సిఐ యూ.నాగరాజు, ఎస్ఐ ఏవీ బ్రహ్మం, డాక్టర్లు వాసుదేవరావు, ఎన్‌టీ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.